
www.prajasakti.com
ప్రజాశక్తి
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం 18 నవంబర్ 2022







మాట్లాడుతున్న టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జెన్కో పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం.మోహన్‌రావు

ప్రజల సొమ్ముతో 'బిజినెస్‌మెన్'..!

రియల్ ఏస్టేట్, మద్యం వ్యాపారాలు - కోట్లు దోచేశారు..

డిఎం సివిల్ సప్లయ్ కార్యాలయంలో జరిగిన అవినీతి కేసును ఎసిబికి విచారిస్తోంది. పోలీసుశాఖ నుంచి తీసుకొని వేగంగా రికవరీ దశగా కదులుతోంది. రూ.40 కోట్లు అవినీతి కేసులో మొత్తం 32 మంది పేర్లు బయటకొచ్చాయి. ఇప్పటి వరకు 11 మందిపై కేసు నమోదు చేశారు. అందులో ఆరుగురు మాత్రమే పోలీసులకు దొరికారు. రిమాండ్‌లో ఉన్న నిందితులను ఎసిబి అధికారులు స్వాధీనంలోకి తీసుకొని విచారించారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగి శివకుమార్, ప్రయివేటు వ్యక్తులు సూర్యపవర్, దయాకర్, రాజు ప్రజల సొమ్ముతో 'బిజినెస్‌మెన్'గా ఎదిగారు. రియల్ ఏస్టేట్ వ్యాపారం, మద్యంతోపాటు అనేక వ్యాపారాలు చేసినట్లు గుర్తించారు. జల్సారాయుళ్లుగా మారారు. బందువులు, స్నేహితులు వీరి ఎదుగుదలను చూసి నివ్వెరపోయారు. ఇప్పుడు అధికారులు మొత్తం రికవరీ చేసే పనిలో ఉన్నారు. డిఎంలు, ఇతర అధికారులు, ఉద్యోగుల పై అంతగా దృష్టిపెట్టినట్లు కనిపించడం లేదు.



ఖరీదైన తన కార్లతో పవన్ పోటోషూట్



గోలగమూడి రోడ్డులో దయాకర్ విలాసవంతమైన విల్లా



కోవూరులో పవన్ మూడంతస్తుల భవనం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సివిల్ సప్లయ్ డిఎం కార్యాలయంలో జరిగిన అవినీతి కేసును ఎసిబి అధికారులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. జెసి కూర్మానాధ్, ఇచ్చిన నివేదిక అధికారంగా తమదైన పద్ధతిలో విచారణ చేస్తున్నారు. ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకొని అనేక విషయాలు రాబట్టినట్లు తెలుస్తోంది. ప్రధానంగా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రయివేటు వ్యక్తులు మొత్తం ప్రజల డబ్బులను అప్పనంగా మింగేశారు. ఎవరైనా వ్యాపారం చేయాలంటే బ్యాంకులు, బయట వ్యక్తుల నుంచి అప్పులు తెచ్చుకుంటారు.ఇక్కడ అధికారులు మాత్రం అలాంటివి ఏమీ చేయకుండా ప్రజలకు అందాల్సిన నిధులు వచ్చినని, విచ్చనట్లు పంపకాలు వేసుకుని తినేశారు. ప్రతి రోజూ పెద్ద ఎత్తున నిధులు రావడం, అందరూ కలిసి పంచుకోవడంతో నెలల వ్యవధిలోనే లక్షలాధి రూపాయలు కళ్లపడ్డాయి. ఇదే అదునుగా దొరికనాడకు దోచుకొని వ్యాపారాలు మొదలు పెట్టారు. ప్రధాన సూత్రదారిగా చెబుతోన్న ఎస్.శివకుమార్ వ్యాపారలా వాదేవీలు చూసి అధికారులు అవాక్కయ్యారు. నెలకు రూ.15 వేల జీతగాతో ఆయన ధనలక్ష్మీపురంలో మూడంతస్తుల ఖరీదైన భవనం నిర్మించారు. ఇంట్లో ఉన్న ఇంటిరీయల్ చూసి ఎసిబి అధికారులు, మీడియా విస్తుపోయారు. అంతటితో ఆగలేదు. కోవూరు పట్టణంలోని పిహెచ్‌సి పక్కన ఎస్ఎస్ డెవలపర్స్ పేరుతో మూడు విల్లాలు నిర్మాణం చేశారు. ఇవి ఇంకా పూర్తి కాలేదు. ఎంజిబి మాల్ వద్ద ఎస్ఎస్ రెస్టో బార్‌ను ఏర్పాటు చేశారు.కొన్నిచోట్ల పొలాలు కొనుగోలు చేశారు. శివకుమార్ బావమర్ది సూర్యపవన్ తానేమి తక్కువ కాదంటూ కోవూరు శ్రీనివాసమహల్ వద్ద మూడంతస్తుల భవనం నిర్మించారు. ఖరీదైన స్కోడా, ఎంజి కార్లుతోపాటు ఆరు స్కూటర్లు, భారీగా బంగారం, ఇతర ఆస్తులు కూడబెట్టకున్నారు. స్టేజ్ -2 కాంట్రాక్టర్ దయాకర్ తానేమి తక్కువ కాదంటూ జనం డబ్బుతో వ్యాపారాలు చేశారు. భారీగా ఆస్తులు కూడబెట్టారు. గొలగమూడి రోడ్డులో రూ.1.49 కోట్లతో విల్లా, నగరంలోపలుచోట్ల భవనాలు, ఇతర వ్యాపారాల్లో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టారు. డిఎంలు, ఎడిఎంలు, ఇతర ఉద్యోగులపై పెద్దగా దృష్టిపెట్టినట్లు కనిపిచండంలేదు. నెల రోజులు గడిచిపోవడంతో అధికారులు ఇప్పటికే నగదు, డబ్బులు, ఇతర వస్తువులు సర్దుబాటు చేసుకున్నారని తెలుస్తోంది. ఎసిబి అధికారులు అందరి ఆధార్‌కార్డులు తీసుకొని దానికి లింగా ఉన్న ఆస్తులను అటాచ్ చేసుకుంటున్నారు. గతంలో ఇక్కడ పనిచేసి వెళ్లిన అధికారులపై ఇంత వరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. 32 మంది కేసులో ఉన్నారని చెబుతున్నా మిగిలిన అధికారులు పాత్ర గురించి ప్రస్తావించడం లేదు. ఇందులో వాస్తవాలు ఎప్పుడు బయట కొస్తాయో చూడాలి. సివిల్ సప్లయ్ అధికారులు రికవరీ చేయడానికి ప్రధానంగా ఇస్తున్నారు. అందులో అధికారులు ఆస్తులు కాకుండా ప్రయివేటు వ్యక్తులపైనే దృష్టి పెట్టారని తెలుస్తోంది.

ఎపి జెన్కో ప్రయివేటీకరణ

టెండర్లను రద్దు చేయాలి

జెన్కో జెఎసి, పరిరక్షణ కమిటీలు డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు : ఎపి జెన్కో ప్రయివేటీకరణ కోసం ఆహ్వానించిన టెండర్లను రద్దు చేయాలని ఎపి జెన్కో జెఎసి, పరిరక్షణ కమిటీలు డిమాండ్ చేశాయి. గురువారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో ఎపి జెన్కో జెఎసి, పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకర సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరోసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎపి జెన్కోలో పనిచేస్తున్న 39 మంది పులివెందుల కార్మికులను పర్మినెంట్ చేస్తూ జిఒ నెంబర్ 163 విడుదల చేయడంలో ఉన్న అంతర్యమేమిటని ప్రశ్నించారు. ముఖ్య మంత్రి పులివెందులకు ప్రాతినిధ్యం వహిస్తున్నారా, మొత్తం ఈ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారా ప్రజలకు సమాధానం చెప్పలేరన్నారు. వైఎసీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్తు ప్రాజెక్టులో పనిచేస్తున్న మొత్తం కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం .మోహన్ రావు మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన టెండర్లను ఆహ్వానిస్తూ పెడతామని నోటీసు విడుదల చేసిందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ 22వ తేదీ మంగళవారం ఏపీ జెన్కో గేటు వద్ద పరిరక్షణ కమిటీ, ఏపీ జెన్కో జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో కార్మికులు భారీ ఎత్తున ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ ఏపీ జెన్కోను రాష్ట్ర ప్రభుత్వం కావాలని నష్టాల్లోకి నెట్టి, నష్టాలు వస్తున్నా యనే పేరుతో ప్రైవేటీకరణ చేయడం శోచనీయమని ,పోర్టు ఆధారిత సూపర్ క్రిటికల్ థర్మల్ కేంద్రం ఏపీ జెన్కో ఒకటేనని ,ఏపీ జెన్కో ప్రైవేటీకరణను ప్రతి ఒక్కరు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్ కుమార్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు కె. రాంబాబు, ఎఐ ఎఫ్‌టియు న్యూ జిల్లా నాయకులు పి.యానాదయ్య,సిఐటియు ముత్తుకూరు కన్వీనర్ కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, ఏపీ జెన్కో జేఏసీ నాయకులు సిహెచ్ ఆదిశేషయ్య, ఏ. అనిల్, సునీల్, ధనుంజయ, నాగార్జున ,శ్యాం ప్రసాద్, పి .మోహన్ రావు, పెంచలయ్య పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ



ప్రజాశక్తి-నెల్లూరు :డివైఎఫ్ఐ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఉమ్మారెడ్డి గుంట ప్రాంతంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం స్థానిక డివైఎఫ్ఐ కమిటీఆధ్వర్యంలో చేపట్టారు. డివైఎఫ్ఐ రూరల్ ఉపాధ్యక్షులు దేవతాటి సతీష్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డివైఎఫ్ఐ నాయకులు కస్తూర్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సంక్షేమ ప్రభుత్వం అంటూ సంక్షేమ పథకాలకు పరిమితమై ఉంటున్నారు. ఎన్నికల సందర్భంగా, ఈ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ,ఆ హామీని అమలు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. జిల్లాలో పరిశ్రమలు కోసం తీసుకున్న భూముల్లో వెంటనే పరిశ్రమలు ఏర్పాటు చేసి చేసి స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ డివైఎఫ్ఐ నాయకులు పి శ్రీనివాసులు, నెల్లూరు రూరల్ డివైఎఫ్ఐ కార్య దర్శి కండె కోటేశ్వరరావు, కోశాధికారి డబ్బుగుంట శ్రీనివాసులు, సభ్యులు స్వర్ణ సుధాకర్, స్థానిక డివైఎఫ్ఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

సభ్యత్వం నమోదు చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లా వ్యాప్తంగా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు వర్కర్స్ భ.ని.కా. సంఘం నాయకత్వం చేరుకొని వారి సమస్యలను అధిగ తెలుసుకోవాలని, అదే సమ యంలో ప్రతి భవన నిర్మాణ కార్మికుడు సభ్యత్వం నమోదు చేసుకొనేలా జాగ్రత్తలు తీసుకోవాలని భ.ని.కా సంఘం జిల్లా కమిటీ పిలుపు నిచ్చింది. గురువారం జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ దామవరపు చెన్నమ్మ భవనంలో సన్నాహ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటి యు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్ మాట్లాడుతూ నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని డివిజన్లో భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమం డిసెంబర్ 15వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్కే చాన్ భాష. అలాడి గోపాల్. కొండా ప్రసాద్. పి సూర్యనారాయణ. ఆర్ శ్రీనివాసులు. పెంచలయ్య. పెరుమాళ్ల హరి. ఎస్కే ఖలీల్. వై రంగయ్య. సంపూర్ణమ్మ. పాల్గొన్నారు.

రెవెన్యూ వసూళ్లు వేగవంతం : కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్థి పన్ను, కమర్షియల్ పన్నుల వసూళ్లకై రెవెన్యూశాఖకు నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ హరిత రెవెన్యూ అధికారులకు సూచించారు. నగర పాలక సంస్థ రెవెన్యూ శాఖ అధికారులతో కమిషనర్ తన కార్యాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ అధికారులు పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని, ఇప్పటికీ డిమాండ్ నోటీసులు జారీ చేయని కమర్షియల్ భవనాలను గుర్తించి వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రవికుమార్‌కు జాతీయ పురస్కారం

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు, రిచ్ చిన్నపిల్లల వైద్యశాల వ్యవస్థాపకులు డాక్టర్ టి.రవికుమార్‌కు జాతీయ పురస్కారం లభించింది. గురువారం ఈ పురస్కారాన్ని ఆయన హైదరాబాదులోని గ్రీన్ పార్కు హోటల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో న్యూ ఢిల్లీకి చెందిన ఎన్‌బిఈ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మినుబాజ్‌పాయ్, అధ్యక్షులు డాక్టర్ అభిజిత్‌షేత్, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల ఎఎన్‌బిఎఐ అధ్యక్షులు డాక్టర్ బి.బాలరాజు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.సురేష్‌కుమార్‌ల చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు. అధునాతనమైన వైద్యసదుపాయాలు కలిగిన వైద్యశాల ఏర్పాటు చేసి పురిటి పిల్లలకు నియోనటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ ఏర్పాటు చేయడమే కాకుండా సర్జికల్ యూనిట్‌ను ఏర్పాటు చేసి తక్కువ ఖర్చుతో వైద్యసేవలందిస్తున్నదుకు ఈ పురస్కారం దక్కిందని డాక్టర్ టి.రవికుమార్ పేర్కొన్నారు.



'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి -పొదలకూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన పట్ల రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం పొదల కూరులో మూడవ రోజు ఆయన బాలాజీ నగర్, శ్రీనివాసపురం వీధి, యాదవ వీధి, పుట్టాయగుంట వీధి, తొగట వీధుల్లో పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం రోజురోజుకి మరింత విజయ వంతంగా కొనసాగు తోంద న్నారు. పర్యటనకు విచ్చేసిన కాకాణి కి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన పలు అభివృద్ధి పనులకు ప్రారంభో త్సవాలు జరిపారు. పొదలకూరు జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ, మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు గోగిరెడ్డి గోపాల్ రెడ్డి, పెద్దమల్లు రమణారెడ్డి, కోన0 చిన్న బ్రహ్మయ్య, బచ్చుల సురేష్ కుమార్ రెడ్డి, మద్దిరెడ్డి రమణారెడ్డి, సోమా భాస్కర్, మొలబంటి శేఖర్, ఆర్. జయమూర్తిరెడ్డి, రావుల దశరథ రామయ్య గౌడ్, పొదలకూరు సర్పంచ్ మల్లికా చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు.

చోరీ కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి -గుడ్లూరు : మండలంలోని ఏలూరుపాడుకు చెందిన జి శ్రీనివాసులు అనే రైతుకు చెందిన సుమారు లక్ష పదివేలు విలువైన రోటవేటర్ మిషన్‌ని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. బాధితుడు స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేపట్టారు. బిట్రగుంటకు చెందిన ముగ్గురు దొంగలు అపహరించిన దాన్ని కావలిలో ఓ వ్యక్తికి విక్రయి స్తుండగా పట్టుకున్నారు. ఏలూరుపాడు రైతుకు చెందిన మిషన్ ని స్వాధీనం చేసుకొని ముగ్గురు దుండగులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వికేంద్రీకరణ ర్యాలీలకు మద్దతు లేదు..

ప్రజాశక్తి-నెల్లూరు : వైసిపి విద్యార్థి సంఘం చేపట్టిన వికేంద్రీకరణ ర్యాలీలకు విద్యార్థుల మద్దతు లేదని, జిల్లా వ్యాప్తంగా కళాశాలల యాజమాన్యాలను బెదిరించి బలవంతంగా విద్యార్థులను ఈ ర్యాలీలకు తరలించారని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ అమ్రుల్లా పేర్కొన్నారు. గురువారం తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ (టిఎన్ఎస్ఎఫ) ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా టిడిపి కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. టిఎన్ఎస్ఎఫ్ జిల్లా నేతలు షేక్ వసీం, రమేష్ రెడ్డి, ఆర్ కె యాదవ్, రామకష్ణ, మహబూబ్ బాషా, రవి, నౌషాద్ పాల్గొన్నారు.

ఐసిఐసిఐ బ్యాంకు బ్రాంచ్ ప్రారంభం

నెల్లూరు :నగరంలోని స్టోన్ హౌస్ పేటలో ఐసిఐసిఐ బ్యాంకు బ్రాంచ్ ను నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ తో కలిసి కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు ప్రారంభించారు. గురువారం బ్యాంకు ప్రారంభోత్స వానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ కు బ్యాంకు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నుడా చైర్మన్ తో కలిసి కలెక్టర్ బ్యాంకును ప్రారంభించి, బ్యాంకులో ఏర్పాటుచేసిన ఏటీఎం, క్యాష్ డిపాజిట్ మిషన్, లాకర్ ను పరిశీలించారు. నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ మాట్లాడారు.ఐసిఐసిఐ బ్యాంక్ రీజనల్ హెడ్స్ రాంజీ, అశోక్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ శ్రావణ్ కుమార్, ఆర్ఎం విజయ్ కుమార్ ఉన్నారు.

కారుణ్య నియామకం

నెల్లూరు :నగర పాలక సంస్థలో విధులు నిర్వహిస్తూ మతి చెందిన వారి కుటుంబ సభ్యులకు జీవన భద్రత కల్పించే దిశగా కమీషనర్ హరిత గురువారం కారుణ్య నియామకాన్ని చేపట్టారు. ఆర్.ఎస్.ఆర్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ మరణించిన ఎస్.శ్రీనివాసరావు కుటుంబ సభ్యుడైన ఎస్. శశి కళ్యాణ్ కు కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగంలో చైన్ మాన్ గా బాధ్యతలు కల్పిస్తూ కారుణ్య నియామక ఉత్తర్వులను అందించారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నెల్లూరు :ప్రభుత్వ సలహాదారు(ఉద్యోగుల సంక్షేమం) నలమారు చంద్రశేఖర్ రెడ్డిని జిల్లా ఎన్‌జిఓ సంఘం నాయకులు గురువారం కలిశారు. విజయవాడ, వెలగపూడి ప్రాంతంలోని సచివాలయం ఆవరణంలో ప్రభుత్వం ఆయనకు 4 వ బ్లాక్ నందు అధికారికంగా చాంబర్ కేటాయిం చింది. ఈ ఛాంబర్ ప్రారం బోత్సవానికి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి. పెంచలరావు,నాయుడు. వెంకటస్వామిల ఆధ్వర్యంలో చాంబర్లో కలసి శాలువా కప్పి పుష్పగుచ్చంతో ధన్యవాదాలు తెలియజేశారు.ఉపాధ్యక్షులు నందిమండలం ఆంజనేయర్మ, కోశాధికారి బి వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గొలగమూడి.రమేష్ బాబు, సంయుక్త కార్యదర్శి రామకష్ణ ఈదూరు.విజయకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి -ఉలవపాడు :ఉలవపాడులో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గురువారం శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. మొత్తం 6 పాఠశాలలకు సంబంధించి సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారోత్సవాలకు సహకరిస్తున్న స్కూల్ యాజమాన్యాలకు, విద్యార్థుల వెంట వస్తున్న ఉపా ధ్యాయులకు, విద్యార్థులకు గ్రంధ పాలకుడు డి.కోటేశ్వరరావు కతజ్ఞతలు తెలిపారు.



ధర్నా చేస్తున్న నాయకులు

క్రీడా మైదానాల ప్రయివేటీకరణ సరికాదు :డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రభుత్వ స్టేడియాలను 'పే అండ్ ప్లే' పేరుతో ప్రయివేటు కాంట్రాక్టర్లకు లీజుకు ఇవ్వాలన్న ఆలోచనలను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం ఎదుట డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. వి రమణ మాట్లాడుతూ ప్రభుత్వ స్టేడియాలను పే అండ్ ప్లే పేరుతో ప్రవేటు కాంట్రాక్టర్లకు లీజ్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ(శాప్) నిర్ణయం తీసుకొని, దీనికి సంబంధించిన టెండర్లు కూడా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీనిని డివైఎఫ్ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మన్నారు. జిల్లాలోని ఇండోర్ స్టేడియం లో షటిల్ బ్యాట్మెంటన్ కోర్టులను ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చేందుకు టెండర్ నోటిఫికేషన్ కూడా జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దీనిని జిల్లా క్రీడాకారులు, క్రీడా అభిమానులు తీవ్రంగా వ్యతిరేకిం చాలని కోరారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బీపీ నరసింహ. రూరల్ కార్యదర్శి కండే కోటేశ్వరరావు. మాధవ్. రూరల్ అధ్యక్షుడు వంకదారి. శ్రీనివాసులు జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు. సతీష్ చైతన్య. కుమారు. మున్నా. సురేంద్ర. శశి పాల్గొన్నారు.

ఇస్రోలో ప్రయివేటు శకం..!

భారత అంతరిక్ష ప్రయోగంలో నూతన శకానికి నాంది పడింది.ఇస్రో చరిత్రలో తొలిసారిగా ప్రయివేటు రాకెట్ ప్రయోగానికి తిరుపతి జిల్లాలోని సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్ (షార్) వేదిక కానుంది. నేటి ఉదయం 11.18 గంటలకు నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. దీనికి ఇస్రో సాంకేతిక పితామహుడు విక్రమ్ సారాబాయ్ పేరుతో " విక్రమ్- ఎస్) ఉప గ్రహ ప్రయోగం జరగనుంది. ప్రపంచ వ్యాపితంగా పెరుగుతోన్న సాంకేతిక అవసరాల రీత్యా ప్రభుత్వ రంగ సంస్థలతోపాటు, ప్రయివేటు సంస్థలు ఇందులో ప్రవేశించనున్నాయి.

- ◆నేడు తొలి ప్రయివేటు రాకెట్ ప్రయోగం
- ◆విక్రమ్-ఎస్ ఉపగ్రహం
- ◆ఉదయం 11.18 గంటలకు నింగిలోకి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

భారత అంతరిక్ష పరిశోదన సంస్థ (ఇస్రో) సహకారంతో ప్రయివేటు సంస్థ తన రాకెట్‌ను అంతరిక్షంలో ప్రవేశపెట్టనుంది. ఒప్పందాల్లో భాగంగా హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరో స్పేస్ రూపొందించిన రాకెట్‌ను షార్ నుంచి ఉదయం 11.15 గంటలకు నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. ఈ ప్రయోగానికి " ప్రారంభం" విక్రమ్-ఎస్) పేరు పెట్టారు. సింగిల్ స్టేజ్ సబ్- ఆర్బిటల్ లాంచ్ వెహికల్ ఇది. మూడు పేలోడ్‌లను అంతరిక్షంలోకి తీసుకెళ్లనుంది. దేశంలో తొలిసారిగా రెండేళ్ల క్రితమే ప్రయివేటు సంస్థలు ఈ రంగంలో అనుమతులు తీసుకున్నాయి. అప్పటినుంచి అనేక ప్రయివేటు రంగ సంస్థలు ప్రయోగానికి ప్రయత్నాలు చేశాయి.ప్రపంచ వ్యాపితంగా సాంకేతిక అవసరాలు పెరిగాయి. అందుకు అనుగుణంగా ఇస్రో ఒక్కటే శ్రమ పడుతుండడంతో ప్రయివేటు వ్యక్తులను ఈ రంగంలోకి తీసుకొచ్చారు. తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో రాకెట్‌ను రూపొందించినట్లు ఆ సంస్థ తెలిపింది. భారత అంతరిక్ష పరిశోదన సంస్థ (ఇస్రో) ఇన్-స్పాక్ (ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్) సంస్థల నుంచి వచ్చిన సహకారంతోనే ఈ ప్రయోగం జరుగుతుంది. ఈ ప్రయోగం విజయవంతమైతే ప్రయివేటు రంగంలో రాకెట్ ప్రయోగాలు ఊపందు కుంటాయి. ప్రయోగానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇస్రో ఛైర్మన్ అధికారులు, శాస్త్రవేత్తలతోపాటు, ప్రయివేటు సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున ప్రయోగానికి హాజరౌతున్నారు. భారీ భద్రత ఏర్పాటు చేశారు. అంతరి దృష్టి షార్ వైపు ఉంది. దేశంలో తొలి ప్రయివేటు ప్రయోగం కావడంతో ఏం జరుగుతుందోననే ఉత్కంఠ నెలకొంది.

'ప్రకాశం' సివిల్ విభాగాధిపతికి పిహెచ్‌డి



ఆర్‌వి రాఘవ శర్మ

ప్రజాశక్తి -కందుకూరు :ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ సివిల్ విభాగపు ఇన్‌ఛార్జి హెచ్‌ఒడి ఆర్.వి రాఘవ శర్మ పిహెచ్‌డి సాధించారు. పారిశ్రామిక వ్యర్థాలను విని యోగించి పేవ్ మెంట్స్, రహదారుల పటిష్టతను చేకూర్చే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక థిసిస్‌పై ఆయనకు డాక్టర్ ఫిలాసఫీ (పిహెచ్‌డి) లభించిందని కరస్పాండెంట్ కంచర రామయ్య గురువారం తెలిపారు. రాజస్థాన్ ప్రభుత్వం ఆధ్వర్యంలోని మేవార్ విశ్వవిద్యాలయ రిజిస్టర్ నుంచి ఈ మేరకు తనకు ప్రొవిజినల్ సర్టిఫికేట్ బుధవారం అందిందని డాక్టర్ రాఘవ శర్మ వెల్లడించారు.

19న క్రీడా జట్ల ఎంపిక

ప్రజాశక్తి -కందుకూరు : ఎపి సిఎం కప్పు 2022 క్రీడా పోటీలు సందర్భంగా కందుకూరు నియోజకవర్గం జట్ల ఎంపిక ఈనెల 19వ తేదీన కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతుందని నియోజకవర్గ క్రీడల కోఆర్డినేటర్ సిహెచ్ నాగరత్నరావు తెలిపారు. కబడ్డీ ,వాలీబాల్ ,సెటిల్ బ్యాట్మెంటన్ ,క్రికెట్ పురుషుల, స్త్రీల జట్లను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. 17 ఏళ్ల వయస్సు నిండిన వారు ఈ పోటీలలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. వివరాల కోసం 9441441860 నెంబర్‌కు సంప్రదించాలని నాగరత్నారావు కోరారు.

సంస్కృత ఉపాధ్యాయ ఉద్యోగానికి

దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు కేంద్ర విద్యాలయంలో సంస్కృత ఉపాధ్యాయ ఉద్యోగం కోసం దరఖాస్తులు కోరుతునట్లు కందుకూరు కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ రవీంద్ర కుమార్ ప్రకటన తెలిపారు. దరఖాస్తులు చేసుకునేవారు ఈ నెల 23వ తేదీ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని కేంద్ర విద్యాలయ క్యాంపస్‌లో ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు. సంస్కృతంలో 50శాతం ఉత్తీర్ణత ఉండాలని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ తెలిపారు.

డిగ్రీ ఫలితాల్లో

'టిఆర్‌ఆర్' విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి -కందుకూరు :ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గురువారం ప్రకటించిన డిగ్రీ రెండో సంవత్సరం 4వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్. రవి కుమార్ తెలిపారు. బిఎలో 98 శాతం, బిఎస్‌సిలో 92 శాతం, బికాంలో 98 శాతం ఉత్తీర్ణత సాధించారు. కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, ఆక్వా కల్చర్, డేటా సైన్స్, స్పెషల్ ఇంగ్లీష్, స్పెషల్ తెలుగు, రాజనీతి శాస్త్రం, చరిత్ర, అర్థశాస్త్రం, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ సబ్జెక్టులో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. మంచి ఫలితాలు సాధించి, కళాశాల ప్రతిష్టను ఇను మడింపజేసిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ,అధ్యాపకులు అభినందించారు.

గాయత్రి విద్యార్థుల విజయం : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రకటించిన నాలుగో సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించాలని కళాశాల కరస్పాండెంట్ సిహెచ్ రామకష్ణారావు తెలిపారు. బిఎస్‌సి బిజెడ్‌సి విభాగంలో పుల్లకూర వాసవి 95 శాతంతో కాలేజీ ఫస్ట్ సాధించినట్లు తెలిపారు. మంచి విజయాలను సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ సిహెచ్ రామకష్ణారావు, కళాశాల డైరెక్టర్ సిహెచ్ భరద్వాజ ,ప్రిన్సిపాల్ గీతా శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

'వివేకా' విద్యార్థుల ప్రతిభ :శ్రీ వివేకా డిగ్రీ కాలేజీ విద్యార్థులు డిగ్రీ నాలుగో సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో విజయదుందుభి మోగించారని ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఎంపిసిఎస్ గ్రూపులో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని చెప్పారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కర్సాపాండెంట్ బండి వెంకటేశ్వర్లు ,డైరెక్టర్లు బాల భాస్కర్ ,బెజవాడ నరేంద్ర, ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

నారుమళ్లు పరిశీలన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :వ్యవసాయ శాఖ అధికారులు గురువారం నారు మళ్లను పరిశీలించారు. మండలంలోని ఇస్కపాలెం రైతు భరోసా కేంద్ర పరిధిలోని నారుమళ్లను మండల వ్యవసాయ శాఖ అధికారి యు. గీతాకుమారితో కలసి ఏడిఏ రాజ్ కుమార్ తో కలసి పరిశీలించారు. పలు సూచనలు చేశారు. గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్.డి. షర్మిల, రైతులు పాల్గొన్నారు.

రైతులు సంఘంగా ఏర్పడితే ప్రయోజనం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :రైతులు సంఘంగా ఏర్పడటం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నాబార్డు డిడిఎం రవిసింగ్ తెలిపారు. వలేటివారి పాలెంలో హరితపుత్ర రైతు ఉత్పత్తిదారుల కంపెనీ వారి సమీకరణ కేంద్రం నిర్మాణానికి గురువారం భూమి పూజ జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా ఉద్యానవనశాఖ అధికారి డిహెచ్ఒ సుబ్బారెడ్డి, నాబార్డు డిడిఎం రవిసింగ్, ఉద్యానవన మండల అధికారి బ్రహ్మసాయి, ఎపిజిబ్యాంకు మేనేజర్ రాజశేఖర్ హాజరయ్యారు. అనంతరం జరిగిన సభనుద్దేశించి వారు మాట్లాడారు. హరితపుత్ర ఎఫ్‌పిఒకు ఉద్యానవన శాఖ ద్వారా 70 శాతం రాయితీతో రూ. 11.25 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. మిగిలిన 30 శాతం రూ. 3.75 లక్షలు సంఘం నుంచి చెల్లించి నిర్మించుకోవాల్సి ఉంటుందని, కూరగాయలు రవాణా చేసుకొనేందుకు అవసరమైన వ్యాను కొనుగోలుకు కూడా రాయితీ ఇవ్వనున్నట్లు రవిసింగ్ వివరించారు. బ్యాంకు మేనేజర్ రాజశేఖర్ మాట్లాడుతూ రైతులకు తమ బ్యాంకు సేవలు నిరంతరం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. పోలినేనిపాలెం ఎంపిటిసి చింతలపూడి రవీంద్ర, విపపాలెం ఉపసర్పంచ్ గురిజాల క్రిష్ణయ్య, నాయకులు పరిటాల వీరాస్వామి, గుత్తా గోపి, నాగిరెడ్డి శివరామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, పల్లాల వెంకటేశ్వర్‌రెడ్డి, నాగిరెడ్డి హరిబ్రహ్మారెడ్డి, హరితపుత్ర బోర్డు సభ్యులు అరిశేటి శారద, అనుమోలు సుధాకర్, మాధవరావు, మాల్యాద్రి, మహేష్, సారం రమయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాబార్డు డిడిఎం రవిసింగ్

విఆర్ఎలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి-మర్రిపాడు


మాట్లాడుతున్న విఆర్ఎల జిల్లా గౌరవాధ్యక్షులు పెంచల నరసయ్య

స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో గ్రామ రెవెన్యూ సహాయకుల 6వ మండల మహాసభ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విఆర్ఎల జిల్లా గౌరవాధ్యక్షులు పెంచల నరసయ్య పాల్గొని మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న విఆర్ఎల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయన్నారు. పేరుకు జీతగాళ్లుగా ఆదరిస్తే జీతం ఇంట్లో ఖర్చులకు సరిపోవడం లేదన్నారు.కనీస వేతనం రూ.26వేలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. విఆర్ఎలకు రావాల్సిన డిఎ లను విడుదల చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం అందించే పలు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో, భూములకు సంబంధించి రీ సర్వే, శిస్తులు వసూలు చేయడంలో విఆర్ఎలు ప్రధాన భూమిక పోషిస్తున్నారు. అప్పటి ప్రతిపక్ష నేత ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఉన్నప్పుడు విఆర్ఎలు కలిసి తమ సమస్యలు వివరించగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలో మెరుగైన జీతాలు ఇచ్చి కాంట్రాక్ట్ విఆర్ఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, నామినేలుగా పనిచేస్తున్న వారిని గ్రామ రెవెన్యూ సహాయకులుగా ఆదేశాలిస్తామని ఆనాడు చెప్పారని పేర్కొన్నారు. హామీ ఇచ్చి నాలుగేళ్లలో పూర్తయిన ఇప్పటికీ పట్టించు కోలేదని, పలు దఫాలు ముఖ్యమంత్రిని కలిసి మా సమస్యలు తీర్చాలని అడిగామని,ప్రభుత్వం నుంచి ఎటువంటి కదలిక లేదన్నారు. గతంలో పోరాడి సాధించుకున్న మా హక్కులు హరిస్తున్నారని చెప్పారు. గతంలో పోరాడి సాధించుకున్న డీఏ మీకు వర్తించదు మరల తిరిగి కట్టాలనడం సమంజసం కాదన్నారు.ప్రభుత్వం అందించే అమ్మఒడి పలు సంక్షేమ పథకాలు వీఆర్ఏలకు వర్తించవు అనడం దారుణం. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌డి రహమతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి బత్తల రత్నయ్య, విఆర్ఎల సంఘం అధ్యక్షులు గడి ఓబులేసు, ఉపాధ్యక్షుడు ఆత్మకూరు నానాజీ, విఆర్ఎలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్ఐ రాజేష్

మహిళా చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఎస్ఐ రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉంటే ఆపద సమయంలో తమను తాము రక్షించుకోవచ్చన్నారు. గ్రంథాలయ శాస్త్ర పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళలకు విద్యార్థినులకు ఏదైనా సమస్య వచ్చిన వెంటనే తమకు తెలియజేస్తే వెంటనే స్పందిస్తామని తెలియజేశారు. ప్రతి మహిళ తమ స్మార్ట్ ఫోన్లో దిశ యాప్ ను ఇన్స్టాల్ చేసు కోవాలని సూచించారు. జెడిపిహెచ్ఎస్, కెజీబీవీ 9వ తరగతి విద్యార్థులకు మిస్సింగ్ లెటర్స్ పరీక్ష, మర్రిపాడు, పల్లవోలు,అల్లంపాడు మహిళా పోలీసులు దిశ చట్టం, మహిళా సాధికారత అంశంపై వకృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం ఎస్ఐను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు చిన్నపరెడ్డి తపాలా ఉద్యోగి ఖాజా రహమతుల్లా, ఎపిఎం కళ్యాణి పాల్గొన్నారు.


అభినందిస్తున్న ఎంఎల్ఎ చంద్రశేఖర్‌రెడ్డి

వండర్ బుక్ ఆఫ్ రికార్డు గ్రహీతకు అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి

వండర్ బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత ఎం.శివ శంకరయ్యను ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు. గురువారం స్థానిక వైసిపి క్యాంప్ కార్యాల యంలో అవార్డు గ్రహీతను ఎంఎల్ఎ అభినందించారు.దారం సాయంతో దేశ నాయకులు జాతీయ నాయకులు దేవత మూర్తులను తయారు చేయడంలో ప్రా వీణ్యం పొందినందుకు ఆయనకు వండర్ బుక్ ఆఫ్ రికార్డు దక్కిందన్నారు. ఇలాంటి కళాకారులు కలవారు అరుదుగా ఉంటారని రికార్డులను దక్కించడం సంతోషదాయ కమన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముర్తుజ హుస్సేన్, శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్‌నాయకులు

బోగస్ ఓట్లను అరికట్టాలని వినతి

ప్రజాశక్తి-అనంతసాగరం

బోగస్ ఓట్లు నమోదు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని యుటిఎఫ్ నాయకులు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటి ఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఎంఎల్‌సి ఓట్లు చేర్పించడంలో ఉపాధ్యాయుల, పట్టభద్రుల బోగస్ ఓట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓపెన్ డిగ్రీ చేసిన వాళ్లు కూడ పట్టభద్రుల ఓటుకు అర్హుల న్నారు. టెన్త్, ఇంటర్ సర్టిఫికెట్‌లు చూపించాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు తప్పనిసరిగా ప్రధాన ఉపాధ్యాయుల సంతకం అవసరమన్నారు. అదే ప్రయివేటు పాఠశాలలో, కాలేజీలో పని చేసే ఉపాధ్యాయులకు తప్పని సరి అని తెలిపారు. ఎన్నికల సంఘం చేసిన సూచనల ప్రకారం ఓటు నమోదులో పరిశీలన చేయలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ సినియర్ నాయకులు నరసింహులు, వలి, కోశాధికారి వేణు తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం ఇప్పించండి

ప్రజాశక్తి-బిట్రగుంట


మాట్లాడుతున్న బాధితులు

తమకు నష్టపరిహారం ఇప్పించాలని బాధితులు ఆవుల జయమ్మ, రామకృష్ణలు పేర్కొన్నారు. వివరాలమేరకు..బోగోలు మండలం, జువ్వలదిన్నె గ్రామంలో భూసేకరణ పేరుతో ఫిషింగ్ హార్బర్ కోసం ప్రభుత్వం సేకరిస్తున్న భూమిలో తమది12 ఎకరాల రొయ్యల గుంటలు ఉన్నాయి. వాటిలో 40 కౌంటు రొయ్యలు ఉండగా రెండు గుంటలను బుధవారం కావలి ఆర్‌డిఓ పోలీసుల సకారంతో తమ గుంటలను ప్రోక్లెయిన్లతో నీటిని తీసివేశారని ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించాలని ఆవుల జయమ్మ ,ఆవుల రామకష్ణ పేర్కొన్నారు . సందర్భంగా వారు మాట్లాడుతూ సముద్ర తీర ప్రాంతంలో 2012లో 12 ఎకరాల సర్వే నెంబర్ 1205,1206 గల భూమిని ఆవుల తిరుపతమ్మ/ రామకష్ణ, ఆవుల జయమ్మ/ పాపయ్య పేరుతో భూమిని కొనుగోలు చేశామన్నారు. భూ సేకరణ పేరుతో ఫిషింగ్ హార్బర్ కోసం రొయ్యలు సాగు చేసుకుంటున్నా భూమిని ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. 12 ఎకరాలలో వేసిన రొయ్యలు 1.5 కోట్ల రూపాయలు విలువ చేస్తాయని, మాకు నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఆవుల రామకష్ణ ,ఆవుల తిరుపతి ,పాపయ్య గ్రామస్తులు తదితరులున్నారు.


డి.ఎస్.పిని అభినందిస్తున్న టీడీపీ

డిఎస్‌పిని కలిసిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-కావలి

కావలి డిఎస్‌పిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎం.వెంకటరమణ ని గురువారం కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, వారిఅనుచరులతో కలిశారు. ముందుగా వారికి పుష్పగుచ్ఛాన్ని అందించి,శాలువాలతో సత్కరించారు. తదుపరి వచ్చిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలను డిఎస్‌పికి పరిచయం చేశారు. వీరితో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, బొట్లగుంట శ్రీహరి నాయుడు, ఉప్పాల వెంకట్రావు, చవల రామకష్ణ, గుండ్లపల్లి శివాజీ, సప్తగిరి సుబ్బారావు, పైడి హర్ష, ఉప్పాల మాలకొండయ్య, ఇనాయత్ హుస్సేన్, సింగమనేని హరిబాబు, రవీంద్ర, గొట్టిపాటి రాము తదితరులు ఉన్నారు.

పొలంబడిపై అవగాహన


ఉదయగిరిలో

ప్రజాశక్తి-ఉదయగిరి

రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ వారి ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. గురువారం మండల పరిధిలోని అప్పసముద్రం గ్రామంలో రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ చేపడుతున్న కార్యక్రమం మొదటి వారం పొలంబడి కార్యక్రమం ముఖ్యోద్దేశం గురించి,మాస్టర్ ట్రైనర్లు మల్లెల సురేష్, సుధారాణి లు గ్రామ రైతులకు అవగాహన కల్పించారు. అందులో భాగంగా గ్రామ రైతు వీరేంద్ర పొలంలో పొలంబడి నిర్వహించారు. 14 వారాల పాటు, ఎంపిక చేసుకున్న 25 మంది రైతుల చేత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బందాలుగా ఏర్పడి, వారు పంటను పరిశీలించి,నేల, మొక్క ఆరోగ్య స్థితి, కలుపు మొక్కలు, పురుగులు, తెగుళ్లు వాతావరణం వాటిపై రైతులకు సూచనలు చేశారు. చేసిన సూచనలు అమలు చేస్తే రైతులకు దాని ప్రతి ఫలం ఎలా ఉంటుందో రైతులు స్వయంగా తెలుసుకొనవచ్చన్నారు. ప్రకతి వ్యవసాయానికి రసాయన వ్యవసాయానికి తేడా ఇంకా మెరుగైన పద్ధతులు పాటించడానికి, సాముహికంగా రైతులు ప్రకతి వ్యవసాయం చేయడానికి, సులభతరం అవుతుందన్నారు. కార్యక్రమంలో వరికుంటపాడు మండల కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ రామ్మోహన్ రావు, ఉదయగిరి మండల కమ్యూనిటీ ఆక్టివిస్ట్‌లు వెంకట లక్ష్మమ్మ, అరుణ, ఎల్ 2 క్యాడర్లు కిరణ్, కష్ణవేణి, ఐ సిఆర్‌పిలు లీడ్ ఫార్మర్స్, మహిళా రైతులు పాల్గొన్నారు.

ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలోని అనంతసాగరం, ఆత్మకూరు, ఎఎస్ పేట మండలాలలోని గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యానవన సహాయకులకు, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీలో సమావేశ మందిరంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఉపసం చారకులు జి. శివనా రాయణ జిపిఎ , పొలంబడి చేయు విధానం ఉప యోగాలను వివరించారు. జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మీ మాధవి పచ్చిరొట్ట , ఎరువులు , సేంద్రియ ఎరువుల ఉపయోగం జీవన ఎరువులు , జీవ శిలీంద్ర నాసికలు , ఉపయోగాలను వివరించారు.కషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఓబయ్య మాట్లాడుతూ పొలంబడిలో భాగస్వామ్య కార్యాచరణ ప్రణాళికలను 40 రోజుల్లోపు మాత్రమే చేయాలని రక్షక పంటలు ఆకర్షణ పంటల ఉపయోగాలను వివరించారు. కార్యక్ర మంలో ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి .దేవసేనమ్మ, వ్యవసాయ అధికారులు చంద్రబాబు, కిషోర్, రజిని, చక్రవర్తి, శ్రీధర్ రెడ్డి, ఎఈఓలు, విఎఎలు విహెచ్ఎలు పాల్గొన్నారు.



ఆత్మ కూరులో ఉపసం చారకులు జి. శివనా రాయణ

జగన్మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయికాదు

ప్రజాశక్తి-కొడవలూరు


మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రసన్నకుమార్‌రెడ్డి

ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబులో ఒసామా బిన్ లాడెన్, సద్దాం హుస్సేన్, దావూద్ ఇబ్రహీం లక్షణాలన్నీ ఉన్నాయని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి విమర్శించారు. మండలంలోని నార్తు రాజుపాలెంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కర్నూలు జిల్లా పత్తికొండ రోడ్‌షోలో చంద్రబాబు మాట్లాడిన మాటలు జుగుప్సా కరంగా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి పాలనను రాష్ట్ర ప్రజలంతా మెచ్చుకుంటుంటే చంద్రబాబు మాత్రం చేతగాని పాలన అని వ్యాఖ్యా నించడంలో అర్థం లేద న్నారు. మెరుగైన వ్యవస్థలను ఏర్పాటు చేసి ప్రజల చెంతకే సేవలం దిస్తున్న జగన్మోహన్ రెడ్డిని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని విమ ర్శించడం దురదష్ట కరమ న్నారు. దావూద్ ఇబ్రహీం లక్షణాలు ఎవరిలో ఉన్నాయో ప్రజలకు తెలుసునని చెప్పారు. జగన్మోహన్ రెడ్డిని ప్రజలకు ఏం కావాలో తెలుసుకొని ఇస్తున్న మనస్సున్న మారాజు అని కొనియాడారు. ప్రజలను జగన్మోహన్ రెడ్డి మోసం చేయలేదని బాబు గుర్తించు కోవాలన్నారు . అడ్డూఅదుపు లేకుండా వాగ్దానాలు చేసి ఓట్లు వేయించుకొని సిఎం అయిన తరువాత ప్రజలను, రాష్ట్రాన్ని మరచిన విషయాన్ని రాష్ట్ర ప్రజలింకా మరచిపోలేదన్నారు. సమావేశంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, డిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్, వైసిపి మండల కన్వీనర్ గంధం వెంకట శేషయ్య, సర్పంచ్ ఖర్చు సుప్రియ, ఎంపిటిసి పోశంరెడ్డి అనీల్ కుమార్ రెడ్డి, నాయకులు కొందా శ్రీనివాసులురెడ్డి, ఎన్.మాణిక్యరావు. ఎండి కరిముల్లా పాల్గొన్నారు.


కమిషనర్ శివారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు.

సమస్యలు పరిష్కరించండి సారూ..

ప్రజాశక్తి-కావలి

పట్టణ సిఐటియు అనుబంధ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్‌కు చెందిన పారిశుధ్య కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని గురువారం కమిషనర్ శివారెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘ గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కార్మికులు వారి కుటుంబ ఇబ్బందుల వలన అనారోగ్యపరమైన కారణాలవల్ల పనులకు హాజరుకాలేనప్పుడు వారి పిల్లలు పనులు చేసే వెసులుబాటు కల్పించాలని కోరారు. కార్మికుల మస్టర్ ఉదయం ఐదు గంటల 30నిమిషాల వరకు కొనసాగించాలని, కొబ్బరినూనెలు, సబ్బులు, యూనిఫామ్, చెప్పులు ఇతర పనిముట్లను ఇవ్వాలని కార్మికులకు రెయిన్ కోట్లు, గ్లౌజులు ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని,డైలీ కార్మికులకు 18 వేల రూపాయల జీతం ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోతే ఉన్నత అధికారుల దష్టికితీసు కెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు యర్రంశెట్టి కష్ణ మోహన్, షేక్ .షాన్‌వాజ్ యూనియన్ అధ్యక్షులు తురక శీనయ్య, కార్యదర్శి బిరదల మహేష్, నాయకులు కావలి ఏసు, ఒంగోలు రమేష్, శివకోటయ్య మందా చినపాలయ్య, మహిళా నాయకులు పల్లిపాటి అనిత, హైమా వతి, రాజ్యలక్ష్మి, చేవూరు సునీత, జ్యోతితోపాటు కార్మికులు పాల్గొన్నారు.

ముగిసిన పాలిటెక్ ఫెస్ట్

ప్రజాశక్తి-కావలి.

కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళశాల రుద్రకోట కావలి "రీజనల్ పాలిటెక్ ఫెస్ట్ – 2022." గురువారం జయప్రదంగా ముగిసింది. ఇందుకు అతిరధ,మహారధులు విచ్చేసి, కావలి మండలం చుట్టుపక్కన ఉన్నటువంటి స్కూళ్ల నుంచి విచ్చేసిన విద్యార్థులందరూ ఈ కార్యక్రమాన్ని తిలకించి, విద్యార్థులు చూసి తరించారు. స్థానిక డిబిఎస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కాలేజ్ అధినేత దామిశెట్టి సుధీర్ నాయుడు, నెల్లూరు జిల్లా నోడల్ అధికారి జి.సుధాకర్ రావు, నెల్లూరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్, ప్రిన్సిపల్ శ్రీ విజయ కుమార్, రామాయపట్నం పోర్ట్ మేనేజర్ ఎం.శేషుకుమార్‌లు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇందుకు ఒక జ్యూరీ కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లాలో మొత్తం 52 ప్రాజెక్టులలో 20 ప్రాజెక్టులను సెలెక్ట్ చేశారు. ఇందులో జిల్లా స్థాయి మొదటి బహుమతి సాధించిన అలహాదా ప్రయివేట్ పాలిటెక్నిక్ కళాశాల నెల్లూరు విద్యార్థులు చైతన్య చరణ్ తేజ్, మనోజ్ కుమార్ రెడ్డిలు పవర్ జనరేషన్ ప్రాజెక్ట్‌ను జిల్లా స్థాయిలో మొదటి స్థానం గెలుపొంది రూ.25వేలు పారితోషికం తీసుకున్నారు. జిల్లా స్థాయి రెండవ బహుమతి సాధించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నెల్లూరు విద్యార్థులు పురుషోత్తం, ఆదిత్యలు జిల్లా స్థాయి రెండవ స్థానం గెలుపొంది రూ.10వేలు పారితోషికం తీసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ "ఎ. సుశీల్ కుమార్ ప్రియా మాట్లాడుతూ 20 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి లెవెల్ కు అర్హత సాధించారని, మరికొన్ని ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి లెవలకు అర్హత పొందారు. సాంకేతిక విద్యతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాల శాఖాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.


ప్రథమ బహుమతిని అందుకుంటున్న విద్యార్థులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక హరనాథపురం విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్తు లైన్ల మరమ్మతు పనులు నిర్వహిస్తున్న నేపథ్యంలో నేడు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎస్ఇ ఒక ప్రకటనలో తెలిపారు. హరనాథపురం, ఆదిత్యనగర్, చిల్డ్రన్స్ పార్కు, అపోలో వైద్యశాల, పార్థసారధినగర్, ఆకుతోట, కృష్ణమందిరం, తదితర ప్రాంతాల్లో విద్యుత్తు లైన్ల పనులు నిర్వహణ కారణంగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లా గ్రంథాలయంలో కవిసమ్మేళనం

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని జిల్లా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం కవిసమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో కె.ఎన్.ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ,కవి గుండాల నరేంద్ర బాబు పాల్గొని "అజంత శిల్పం నా తెలుగు" అను కవితను వినిపించి సభికుల ప్రశంసలందుకున్నారు. అనంతరం సంస్థ జిల్లా చైర్మన్ దొంతు శారద, కార్యదర్శి కుమార్ రాజా, గ్రంథాలయ నిర్వహణాధికారి మేరీ గ్రేస్ ,చిన్ని నారాయ రావు,పాతూరి అన్నపూర్ణ తదితరులచే శాలువా నూతన గ్రంథముతో సత్కరించబడుతున్న గుండాల నరేంద్ర బాబును పలువురు కవి మిత్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

'కుష్టు'నివారణ సర్వే ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు



ఎన్‌టిఆర్ నగర్ అర్బన్‌హెల్త్ సెంటర్‌లో గురువారం ఇంటింటి కుష్టు వ్యాధి నివారణ సర్వే కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి అనంతరం ఇంటింటి సర్వేని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఎల్‌ఎటిఓ డాక్టర్‌జి.వి ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం వివరించారు. అనంతరం డాక్టర్ పవిత్ర మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో ఎవరైనా స్పర్శ లేని మచ్చలు, రాగివర్ణంలో ఉన్న మచ్చలు కలిగి ఉన్నట్లు గుర్తించినా, వ్యాధి గ్రస్తులను గుర్తించి వారి పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. ప్రారంభ దశలోనే ఈ వ్యాధిని గుర్తించి వైద్యం తీసుకుంటే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కనకాద్రి, డాక్టర్ మనోజ్ఞ, ఫిజియోథెరపిస్టులు నరసింహ, నారాయణ, పిఎంఒ మల్లిమ్మ, డిపిఎంఒలు, ఎన్‌టిఆర్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్ల పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలో వికలాంగుల పింఛన్లు పరిశీలన సక్రమముగా నిర్వహించాలని ఆత్మకూరు ఎంపిడిఓ శ్రీనివాసులు తెలియజేశారు. బుధవారం ఆయన ఎంపిడిఓ కార్యాలయంలో వెల్ఫేర్ సహాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. మండలంలో మొత్తం 494 వికలాంగుల పింఛన్లు పరిశీలన చేయాల్సి ఉందన్నారు. సంబంధిత పింఛనుదారులను, సదరన్ సర్టిఫికెట్స్‌లను స్వయంగా పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని కోరారు. దీనికి సంబంధించిన యాప్ పై అందరికీ సంక్షేమ సహాయకులు షేక్ రవూఫ్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అందరూ సంక్షేమ సహాయకులు, టైపిస్ట్ రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిడిఓ

తాగునీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలో తాగు నీరు సరఫరా చేయు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లో క్లీనింగ్ పనుల దష్ట్యా పట్టణంలో1,2,19,20,21,22,23 వార్డులకు మినహాయించి మిగిలిన అన్నీ వార్డులకు తేది:18 వతేదీ ఒక్క రోజు పాటు నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుంది.పట్టణ ప్రజలందరూ సహకరించాలి. ప్లాంట్ క్లీనింగ్ పనులు పూర్తయిన వెంటనే తిరిగి యథావిధిగా నీటి సరఫరా చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు తెలిపారు.

నేడు కార్తీక వనభోజనాలు

ప్రజాశక్తి-కోవూరు

కార్తీక మాసం సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కనిగిరి రిజర్వాయర్ సమీపంలో శివాలయం దేవస్థానం వద్ద ఈ నెల 18న నాయీబ్రాహ్మణుల వనభోజనాలు, ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసినట్లు మండల అధ్యక్షులు ఆళ్లూరు శ్రీహరి తెలిపారు. మండలంలోని నాయీ బ్రాహ్మణుల కుటుంబ సభ్యులందరూ పాల్గొని కుల దైవం ధన్వంతరిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని, వన భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వద్దులకు గ్రామీణ వైద్యుల బందంతో ఉచిత మెగామెడికల్ క్యాంపు నిర్వహించి మందులు, బీపీ, షుగర్ లెవెల్స్ పరీక్షలు చేయబడునని తెలియజేశారు.

శ్మశానానికి గ్రావెల్ రోడ్డు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలం పడమటి కంభంపాడులోని ముస్లిం సోదరులు శ్మశానానికి వెళ్ల రహదారి అధ్వానంగా ఉండడంతో గ్రామ సర్పంచ్ కత్తి లావణ్య వార్డు సభ్యులతో చర్చించి బీసి కాలనీ, వాటర్ ప్లాంట్ వరకు గ్రావెల్ రోడ్డు ను ఏర్పాటు చేశారు.గ్రామాభివద్ధికోసం సమస్యలుంటే తమ దష్టికి వచ్చిన అధికారులతో మాట్లాడి మౌలిక వసతుల కల్పనకు కషి చేస్తామన్నారు.గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.

సజ్జల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని రైతులు సజ్జలు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి .చెన్నారెడ్డి సూచించారు. మండలంలోని అయ్యవారిపల్లెలో గురువారం సజ్జలు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సిఎం యాప్‌లో పేర్లు నమోదు చేసు కున్న రైతుల నుంచి సజ్జలను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ ఎగ్జిక్యూటివ్ వేణు, ఏఈఓ నారాయణ, సొసైటి సీఈఓ శ్రీను, వీఏఏ నరేంద్ర పాల్గొన్నారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-సంగం

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గురువారం కవి సమ్మేళనం నిర్వహించడమైనది కవులు తెలుగు పండితులను ఆహ్వానించి కవి గొప్పతనాన్ని స్మరించుకున్నారు. సందర్భంగా తెలుగు భాషా ప్రావీణ్యుడు విశ్రాంతి ఉపాధ్యాయులు బివి రమణయ్య సబ్బు ప్రవీణ్, వాక్కులాభరణం రవి ప్రసాద్, లక్ష్మీనారాయణ ఆహ్వానించారు.



షూటింగ్ బాల్ పోటీలకు జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కలిగిరి

కలిగిరి. రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు కలిగిరి జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్టు పిడి మురళి తెలియజేశారు. విజయవాడలో నిన్న ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో ఈనెల 18.19 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు విష్ణు, ఆకాష్, రాజ్యలక్ష్మి సెలెక్ట్ అయ్యారని తెలియజేశారు. భువనేశ్వరరావు ఉపాధ్యాయులు విద్యార్థులను ఎంతో అభినందించారు.

In the Court of the Principal Senior Civil Judge : Nellore
I.A.No. 52 / 2022
I.A.No. 53 / 2022
I.A.No. 54 / 2022
I.A.No. 148 / 2019 in O.S.No. 71 / 2010

Goda Amrutha Babu - Petitioner / 2nd Defendant

Vs

1. **Goda John** - 1st Plaintiff
2. **Attipati Sulochanamma** -2nd Plaintiff
3. **K Mariyamma** -3rd Plaintiff
4. **Goda James** (Died) - 1st Defendant
5. **M. Meeramma** - 3rd Defendant
6. **Goda Elizabeth**
7. **Goda Suresh**
8. **Goda Solomi**

- Respondents / Proposed Parties

Notice

To,
R8. **Goda Solomi, D/o Goda James,**
Residing at 25-2-1629, 9th Street,
Pragathi Nagar, Nellore City.

పై నెంబరున పిటిషనరు/2వ ప్రతివాది పై పిటిషన్‌లో 1వప్రతివాది అయిన గోడా జేమ్స్ చనిపోయినందున ఆయన వారసులుగా మిమ్ములను ప్రపోజ్ పార్టీస్‌గా (6, 7,8 రెస్పాండెంట్లు) గా చేర్చమని పిటిషన్ వేయనందుకు అబేట్‌మెంట్ అయినందున అబేట్‌మెంట్ ఆర్డర్‌ని సెట సైడ్ చేయమని పిటిషన్ వేయడంలో ఆలస్య మైనందున ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ సెక్షన్ 5 ఆఫ్ లిమిటేషన్ యాక్ట్ ప్రకారం I.A.No. 52 / 2022 ను మరియు అబేట్‌మెంట్ ఆర్డర్‌ని సెటసైడ్ చేయమని కోరుతూ I.A.No.53/2022ను మరియు వారసులు (ఎల్.ఆర్స్) పిటిషన్ I.A.No.54/2022అను పిటిషన్లను పైతెలిపిన కోర్టులో దాఖలు చేసియున్నారు.సదరు పిటిషన్‌లలో మీకు నోటీసుల నిమిత్తం తే25-11-2022దికి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా రోజు ఉదయం.10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

బి. శ్రీనివాసన్, బి.ఎస్‌సి., బి.ఎల్.,
పిటిషనరు / 2వ ప్రతివాది తరపు అడ్వకేట్, నెల్లూరు